

ఎమ్మెల్యే రసమయిపై ఎలాంటి కేసులు లేవని మేజిస్ట్రేట్ ఇచ్చిన పత్రాలు, రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను ఆమోదించిన పత్రాలను చూపిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

# ఓడిపోతాననే తప్పుడు ప్రచారం

- రసమయిపై వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదు
- కవ్వంపల్లి సత్యనారాయణ అసత్య ప్రచారం మానుకోవాలి
- అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ముక్కు నేలకు రాసి, ఎమ్మెల్యేకి క్షమాపణలు చెప్పు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీఆర్

మానకొండూర్, నవంబర్ 13: దళితుడవై ఉండి దళిత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కించపరుస్తూ, వ్యక్తిగత దూషణలు చేయడమే కాకుండా వారి కుటుంబసభ్యులపై హేళనగా మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఒళ్లు దగ్గరపెట్టుకుని నడుచుకోవాలని, లేదంటే బీఆర్ఎస్ శ్రేణుల చేతిలో తగిన గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు హెచ్చరించారు. సోమవారం మానకొండూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీఆర్ మాట్లాడారు. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం మానకొండూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అఫిడవిట్‌లో బెజ్జంకి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్, గుండారంలో కుటుంబసభ్యులపై ఉన్న భూములు వివరాలను నమోదు చేయలేదని తప్పుడు సమాచారం అందించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కానీ బెజ్జంకి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను ఇటీవల కోర్టు కొట్టివేసిందని, అఫిడవిట్‌లో ఎమ్మెల్యే కుటుంబసభ్యుల పేరుమీద ఉన్న ఆస్తుల వివరాలను మొత్తం సమర్పించారని, అఫిడవిట్‌లో సమర్పించిన పత్రాలు, మేజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పు పత్రాలను పత్రికా సమావేశంలో చూపించారు. రసమయి బాలకిషన్ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించినట్లు సోషల్ మీడియాలో కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రసమయి బాలకిషన్‌కు వస్తున్న ఆదరణను చూసి తట్టకోలేక ఓడిపోతాననే భయంతో కవ్వంపల్లి అసత్యప్రచారానికి తెరలేపాడని విమర్శించారు. కవ్వంపల్లి సత్యనారాయణ, అతడి భార్య అనురాధ దొంగ అఫిడవిట్లు సమర్పించి ఎన్నికల కమిషన్‌ను తప్పుదోవ పట్టించారని తెలిపారు. వారు సమర్పించిన ఇన్‌కంటాక్స్ వ్యత్యాసాలే ఇందుకు నిదర్శనమన్నారు. దీనిపై పూర్తి వివరాలతో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని వారి జీవిత కాలంలో ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి ఇక రాదన్నారు. ఎమ్మెల్యే రసమయి తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటే, నీవు అప్పుడు తెలంగాణ ద్రోహుల పార్టీలో వారి పక్షాన ఉన్నావని గుర్తుచేశారు. ఓ దళితుడవై ఉండి తోటి దళిత ఎమ్మెల్యేను అవమానిస్తూ అతడిపై వ్యక్తిగత దూషణలు చేస్తున్న నీవు అంబేద్కర్ సాక్షిగా ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు సమాచారంతో రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తప్పు ఒప్పుకుని ఎమ్మెల్యే రసమయిని క్షమించాలని వేడుకోవాలన్నారు. లేని పక్షంలో బీఆర్ఎస్ శ్రేణుల చేతిలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, శంకరపట్నం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, నాయకులు దేవ సతీశ్‌రెడ్డి, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, ఉండింటి శ్యాంసన్, నామాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపనూ తట్టండి





సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్, హాజరైన బూత్ కమిటీ ఇన్‌చార్జిలు

- సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లండి
- ఇన్‌చార్జిలు ముమ్మర ప్రచారం చేయండి
- అభివృద్ధిపై ప్రజలతో చర్చించండి
- ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ఎండగట్టండి
- బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- గంగాధర, బోయినపల్లి బూత్ కమిటీల సమావేశంలో బూత్ కమిటీ ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం

గంగాధర, నవంబర్ 13: బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, ప్రతి గడపనూ తట్టి ఓట్లు అభ్యర్థించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరించాలని, అసత్య ప్రచారాలను ఎండగట్టాలని సూచించారు. ఈనెల 17న చొప్పదండిలో సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. గంగాధర మండలం కురిక్యాల శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన గంగాధర, బోయినిపల్లి మండలాలకు చెందిన బూత్ కమిటీ ఇన్‌చార్జిల సమావేశానికి చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి వినోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గులాబీ అభ్యర్థి విజయం కోసం దిశానిర్దేశం చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వంద ఓట్ల ఇన్‌చార్జులు గ్రామాల్లోనే ఉండాలని, సైనికుల్లా పనిచేయాలని సూచించారు. 23 ఏండ్ల కింద తెలంగాణ ఎట్లుండె.. ఇప్పుడు ఎట్లున్నదో ప్రజలకు వివరించాలని, ఆనాడు రైతు ఆత్మహత్యలు, ఆకలి చావులు, ఎన్‌కౌంటర్లు.. నేడు స్వరాష్ట్రంలో పచ్చగా మారిన తెలంగాణ గురించి చర్చించాలని మార్గదర్శనం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఆ పార్టీ తుక్కు కింద ఓడిపోవడం ఖాయమని చెప్పారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ విశ్వసిస్తున్నారు. అనంతరం చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడారు. ఈ నెల 17న సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా గంగాధర మండలం నుంచి 12 వేల మందిని, బోయినపల్లి మండలం నుంచి 7 వేల మందిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గంగాధర మండలంలో 64 బూత్‌లు, బోయినపల్లి మండలంలో 40 బూత్‌లు ఉన్నట్లు తెలిపారు. గతంలో ఏమైనా తప్పులు చేసి ఉంటే క్షమించాలని, ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దానని చెప్పారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఎంపీపీలు శ్రీరాం మధుకర్, పర్లపెల్లి వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు దూలం బాలగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, పార్టీ మండలాధ్యక్షులు మేచినేని నవీన్‌రావు, కత్తెరపాక కొండయ్య, సర్పంచులు మడ్లపెల్లి గంగాధర్, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, వేముల అంజి, రేండ్ల శ్రీనివాస్, రామిడి సురేందర్, ఆకుల శంకరయ్య, రాసూరి మల్లేశం, ఎంపీటీసీలు అట్ల రాజిరెడ్డి, కోలపురం లక్ష్మణ్, దూలం శంకర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో 30 మంది చేరిక**

చొప్పదండి(రామడుగు), నవంబర్ 11 : రామడుగు మండలం షానగర్‌లోని లక్ష్మి గార్డెన్‌లో జరిగిన బూత్‌కమిటీల సమావేశంలో 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. షానగర్‌కు చెందిన శివ గణేష్ యూత్ సభ్యులు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ సమక్షంలో సుమారు గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎంపీపీలు చిలుక రవీందర్, కలిగేటి కవిత–లక్ష్మణ్, జడ్పీటీసీలు మాచర్ల సౌజన్య–వినయ్, మార్కొండ లక్ష్మి –కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ–భూమారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, మామిడి తిరుపతి, వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, ఒంటెల మురళీ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీపీలు వల్లాల కృష్ణహరి, టౌటు మురళి, సర్పంచులు కరుణాకర్, అమరేందర్ రెడ్డి, అజయ్, శేఖర్ రెడ్డి, గుంట రవి, వెల్మ నాగిరెడ్డి, దామెర విద్యాసాగర్ రెడ్డి, గుడిపాక సురేష్, పెద్ది శంకర్, లింగంపల్లి లావణ్య,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి నాయకులు కరుణాకర్, గుండి ప్రవీణ్ ,నేరెళ్ల అంజయ్య, పూడూరు మల్లేశం, లంక లక్ష్మణ్, ప్రశాంత్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు స్వామి రెడ్డి, గాండ్ల లక్ష్మణ్ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉమకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ర్యాలీ

కార్పొరేషన్, నవంబర్ 13: తుల ఉమకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కురమ అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (కోపా) మహిళా అధ్యక్షురాలు సంద స్వప్న ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని నవీన కురమవాడలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమకు జరిగిన అన్యాయాన్ని ఖండించారు. తుల ఉమకు వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన బీజేపీ, నామినేషన్ చివరి రోజు చివరి నిమిషం వరకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బీఫాంను నిరాకరించిందన్నారు. బీజేపీ బీసీ గర్జన పేరుతో సభలు నిర్వహిస్తూ బీసీలకు టికెట్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. తుల ఉమ చిన్ననాటి నుంచే ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ అంచలంచెలుగా ఎదిగి అసెంబ్లీలో అడుగుపెట్టడానికి సిద్ధమైన సమయం చివరి నిమిషంలో దొరలు మోసం చేసి అడ్డుకున్నారని ఆరోపించారు. ఇలాంటి అన్యాయం తెలంగాణలో ఏ బీసీ బిడ్డకు గాని ఏ ఇతర నాయకుడికి గాని జరగకూడదన్నారు. కుర్మ ఆడబిడ్డ అయిన తుల ఉమకు జరిగిన అన్యాయానికి, ఓటు రూపంలో బీజేపీకి తగిన బుద్ధి చెబుతామన్నారు. ర్యాలీలో సంద స్వప్నతో పాటు అసోసియేషన్ స్టేట్ కన్వీనర్ కడారి ఐలన్న, కార్పొరేటర్ కచ్చు రవి, కుర్మ యువత జిల్లా అధ్యక్షుడు కర్రె అనిల్‌కుమార్, కేవైసీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెమ్మే మహేందర్, విద్యానగర్ అధ్యక్షురాలు ఎనుగుల రజిత, కడారి విజయ, కచ్చు కవిత, అప్పాల వాణి, ఈరల్ల కళావతి, జ్యోతి, దయ్యాల లక్ష్మి, సంద యమున, బీర్ల సమత, కెంచ ఐలమ్మ, సంద అశోక్, మార్జోడి ప్రశాంత్, జాప కమలాకర్, బండారి ప్రేమ్, బండారి వేణు, కుర్మ సంఘం సభ్యులు, డోలు కళాకారులు పాల్గొన్నారు.



ర్యాలీ తీస్తున్న కోపా నాయకులు, మహిళలు

# బీఆర్ఎస్‌లోకి వారాల శ్రీనివాస్

కరీంనగర్ రూరల్: నవంబర్ 13: వైఎస్ఆర్ టీపీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వారాల శ్రీనివాస్ పార్టీ పదవికి, క్రీయాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ టీపీకి చెందిన వివిధ జిల్లాల అధ్యక్షులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పార్టీలో క్రియశీలక పాత్ర పోషించానని, పార్టీ కోసం అంకిత భావంతో పని చేశానని తెలిపారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అసెంబ్లీ ఎన్నికలలో పోటీకి పార్టీని దూరం చేయడంతో, ఆర్థికంగా, మానసికంగా షర్మిల కలబొల్లి మాటలను నమ్మి మోసపోయామని వాపోయారు. వైఎస్ఆర్ టీపీలో ఎంతో ఇబ్బందిపడ్డామని, తమకు బీఆర్ఎస్‌లో సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. షర్మిల కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పార్టీలో నాకు సహకరించిన కార్యకర్తలకు, నాయకులు, మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని, అత్యధిక మెజార్టీ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కంటి రవీందర్ రెడ్డి, సునీల్, బీరం అశోక్ ఉన్నారు.



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరుతున్న వారాల శ్రీనివాస్ తదితరులు

# జాతీయ ఆర్చరీ పోటీలకు పారమిత విద్యార్థిని



జాతీయ ఆర్చరీ పోటీలకు ఎంపికైన మధుహాసిని

కొత్తపల్లి, నవంబర్ 13: పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థిని పెద్దపల్లి మధుహాసిని జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని(ఎస్జీఎఫ్) రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొని సిల్వర్ పతకంతో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైంది. అండర్–14 ఆర్చరీ కాంపౌండ్ విభాగం లో సత్తాచాటి పతకాన్ని కైవసం చేసుకుంది. మధుహాసిని ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నది. పతకం సాధించిన విద్యార్థినిని పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ప్రసాదరావు, ఆర్చరీ సంఘం బాధ్యులు అభినందనలు తెలిపారు. జాతీయ పోటీల్లో సైతం సత్తాచాటి జిల్లా కీర్తిని చాటి చెప్పాలని ఆకాంక్షించారు.